ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారము, మార్చి 3, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- III నంబరు --1

శక సంవత్సరము - 1927, ఫాల్గుణం - 12

## FRIDAY, THE 3rd MARCH, 2006

### 12 L.A. VI S. VOL-- III No. - 1

### 12 - Phalgun , 1927 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఆరవ సమావేశము : పదమూడవరోజు )
శుక్రవారము, మార్చి **3, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)

**3.** సభా కార్యక్రమము(కొనసాగింపు)

**&&&&&&&&&**

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : I have received Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding damage to the chain of tanks due to non-repair of tanks and ponds in Telangana region during the last so many years and the need to announce a special package for their repair and restoration is disallowed.

2. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah and others regarding starting of corporate schools indiscriminately without basic facilities and the domination of few private colleges over the Intermediate Board is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the need to control the administration of corporate schools and colleges is disallowed.

4. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding injustice done to the S.C. students in payment of scholarships due to non-release of budget to the Social Welfare department by the Central Government is disallowed and

5. the last Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding the need to improve the safety and working conditions of our workers going to Gulf and Arab countries is also disallowed.

Most of these matters can be taken up during the discussion on Demands. Now, we will go to the Question hour. Question No.5265,

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : అలా చేయండి. కార్పోరేట్ స్కూల్సు నాశనం చేస్తున్నాయి.

(టిడిపి సభ్యులు జల యజ్ఞం ధనయజ్ఞం అనే బ్యానర్స్‌లో స్లోగన్స్ చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, రు.470 కోట్లు దీనికి సంబంధించి స్టేట్‌మెంట్ ఇప్పించండి.

(టిఆర్ ఎస్ సభ్యులు తెలంగాణా కలసికట్టు చెరువుల పునరుద్ధరణకై సంపూర్ణ ప్యాకేజిని ప్రకటించాలని బ్యానర్స్ పట్టుకొని సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్: విజయరామారావుగారు, నరేంద్ర కుమార్‌గారూ ఇరిగేషన్ డిమాండ్స్ ఈ రోజు ఉన్నాయి. నిన్ననే మూవ్ అయ్యాయి. అందులో చర్చించవచ్చు.

(అంతరాయం )

నిన్ననే బడ్జెట్ డిమాండ్సు మూవ్ అయ్యాయి. ఈ డిమాండ్సులో చర్చించండి. You are at liberty.

( సిపిఐ, సిపిఎమ్ పార్టీ సభ్యులు  BUSH GO BACK  అనే నినాదాలు గల టీషర్ట్స్ ధరించి సభకు వచ్చి అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ నోముల నర్సింహయ్యః-ఈస్ట్ ఇండియా కంపెనీ వారసుడు బుష్. ఆయన వస్తే రూపాలు మారిపోతాయి. ఎడ్యుకేషన్ మినిస్టరు గారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (పొన్నూరు)ః రు.400 కోట్లు సర్. ఎవరి డబ్బు సర్? ప్రజల డబ్బు సర్ అది.

మిస్టర్ స్పీకర్ః ఈ రోజు ఎజండా చాలా ఉంది. స్టేట్‌మెంట్ కావాలా? 304 కావాలా? నా ఛాంబర్సులో మాట్లాడండి. I will sort it out.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) ః గొలుసుకట్టు చెరువుల ప్యాకేజి ప్రకటించండి.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ అవర్ ఉంది. డిమాండ్స్ ఉన్నాయి. 304లు ఉన్నాయి. Most important, today is Friday. Friday is your day. You are wasting your own time. నాన్ అఫీషియల్ రెజల్యూషన్స్ ఉన్నాయి. సమయం పాటిస్తే ఈ రోజు నాన్ అఫీషియల్ రెజల్యూషన్‌పై చర్చించవచ్చు. ఈ రోజు బడ్జెట్ డిమాండ్స్ ఉన్నాయి. డిమాండ్సులో మాట్లాడండి. ఇరిగేషన్ డిమాండ్స్ మీద మాట్లాడండి. ఎవరూ ఆపడం లేదు. You use that occasion. Nobody is stopping you.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం )ః ఉత్తుత్తిగే చర్చిస్తే ఏమొస్తుంది?

మిస్టర్ స్పీకర్ః సభ ఉన్నది చర్చించడానికి. మాట్లాడితే ఏమొస్తుందంటే ఎలా? వెంకట రెడ్డిగారు, నర్సింహయ్యగారు స్టేట్‌మెంట్ కావాలా? 304 కావాలా? You come and meet me in my Chambers. I will find out.

(సిపిఐ, సిపిఎమ్ పార్టీ సభ్యులు వారి వారి సీట్లలో కూర్చున్నారు.)

శ్రీ డి. నరేంద్ర కుమార్ః అధ్యక్షా నిన్న మాట్లాడాము, డిమాండ్ చేశాము.........

( అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డిః ఎస్‌సి విద్యార్థులకు సంబంధించి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్ః ఈ రోజు క్వశ్చన్ అవర్ స్టార్ట్ కాలేదు. After question hour and 304, we will take up discussion on demands. ఈ రోజు మాట్లాడండి. మీకు ఏమి కావాలి. I am finding you a way out. డిమాండ్సుపై చర్చ ఉంది. Same thing for Kishan Reddy Garu. Whatever is the issue, you can take it up today. What is it that you want? You want discussion? I will allow it today. You can discuss today itself. Please cooperate. Now, I will go to the question hour.

ఉ.8.40

శ్రీ కె. అచ్చన్నాయుడు : ఫైల్స్ పెట్టమనండి.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు ఇరిగేషన్ డిమాండ్స్ మీద మీర మాట్లాడండి.

(అంతరాయం )

I am appealing to you. Today we are taking up Irrigation Demands. ఆ డిమాండ్స్‌పైన మీరు మాట్లాడటానికి ఈ రోజు అవకాశం ఉంది. I cannot help you more than this. .మీరు చర్చించాలనుకుంటున్నారు ఈ రోజు చర్చించండి. What more do you want than this? క్వశ్చన్ అవర్ తరువాత, 304 ఉంటుంది, దాని తరువాత we will take it up.

(అంతరాయం )

రోజూ ఈ విధంగా క్వశ్చన్ అవర్ పోతున్నది. ఐ యామ్ సారీ. ఈ రోజు మీరు మాట్లాడండి. ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి. క్వశ్చన్ నంబర్ 5265, మినిస్టర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం .....

(అంతరాయం )

శ్రీ బి.సి. గోవిందప్ప (కళ్యాణ దుర్గం ): 400 కోట్ల రూ.ల ప్రజా ధనం దుర్వినియోగం అవుతున్నప్పుడు శాసనసభ్యులుగా మనకు బాధ్యత లేదా?

మిస్టర్ స్పీకర్ : సభ ముందుకు వచ్చేటప్పుడు, you have to come in some form. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ కూడా ఇవ్వలేదు. ఒక పద్ధతి ప్రకారం, ఒక రూల్ కింద రావాలి. But you are trying to stall the House without a notice. You have not even given an Adjournment Motion. మీరు లేవనెత్తిన అంశం మీదనే ఈ రోజు మొదటగా మాట్లాడే అవకాశం మీకు ఉంది. ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి. అదే విధంగా ప్రశ్నోత్తరాల్లో కూడా మొదటి ప్రశ్న మీదే.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

శ్రీ బి.సి. గోవిందప్ప : మా దగ్గర ఆధారాలున్నాయి. మీ ముందు ఋజువు చేస్తాము. కాబట్టి మీ ముందు గవర్నమెంట్‌ను ఫైల్స్ పెట్టమనండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : సార్, ఎస్సీ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వడం లేదు......

మిస్టర్ స్పీకర్ : కిషన్‌రెడ్డిగారు ఇప్పటికే మీకు రూల్స్ మీద అవగాహన వచ్చి ఉండాలి. You should know when I have advised you. You give me a notice. I will give you opportunity. Once the Adjournment Motion is disallowed, another Motion and under different rule, you can avail. I request the Members to occupy their seats. No, I am sorry.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : గౌరవ శాసనసభ్యులకు నా విన్నపం ఏమిటంటే, మీరు ఇక్కడ మాట్లాడుతున్నారు. సభలో ఉన్న వాళ్లకు, నాలాంటి వాళ్లకు అవేమిటో అర్థం కావడం లేదు. ఇక బయట ప్రజలకు అంత కంటే అర్థం కాదు. తమరు చెప్పినట్లుగా ఈ

రోజు ఇరిగేషన్ డిమాండ్స్ మీద చర్చ ఉంది కాబట్టి, వారందరూ మాట్లాడదలచుకున్నారు కాబట్టి, టైమ్ తీసుకోమనండి, వివరంగా మాట్లాడమనండి. ప్రజలకు అర్థమవుతుంది.

(శ్రీ కె.అచ్చన్నాయుడు నుండి అంతరాయం )

నాయుడుగారు ఒక మాట. ఈరోజు డిమాండ్స్ మీద ఒకరి తర్వాత ఒకరు చర్చించి, ప్రజలకు వినిపించడం మంచిదా? లేకపోతే ఎవరికీ అర్థం కాని భాషలో ఇట్లా నినాదాలు ఇస్తూ, సభ నడుపుకోవడం ద్వారా ప్రజల్ని ఎడ్యుకేటు చేయగల్గుతారా? మీరు ఒకసారి ఆలోచించుకోండి. నా విన్నపం ఒక్కటే డిమాండ్స్ మీద చర్చ జరిగిన తరువాత ప్రభుత్వం తప్పనిసరిగా సమాధానం చెపుతుంది. చెప్పి తీరుతుంది. తరువాత వారికి తృప్తి కలగకపోతే, వారికి ఉండేటటువంటి కోర్సు వారికి ఉంటుంది. అది వేరే విషయం. ఈ రకంగా నినాదాలు ఇస్తూ ఉంటే లోపల ఉన్న మాకే అర్థం కావడం లేదు ఇక బయటి ప్రజలకు ఎట్లా అర్థమవుతుంది? అందువల్ల దయచేసి, ప్రభుత్వం నుండి సరైన సమాధానం రావాలని వాంఛితం అయితే, మీ విధానాన్ని మార్చుకోవాలి. ఇది పద్ధతి కాదని మనవి చేసున్నాను.

(అంతరాయం )

MR. SPEAKER : The appeal is very clear. The Legislative Affairs Minister has made an appeal and it is very clear.

శ్రీ కె. అచ్చన్నాయుడు : రోశయ్యగారు చెప్పితే ఎట్లా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) : అధ్యక్షా, ఒక విషయం ....

ఉ.8.50

మిస్టర్ స్పీకర్ : దేవేందర్‌గౌడ్‌గారు మీరు మాట్లాడుదురు. అంతకంటే ముందు ఇప్పుడు లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారు **made an appeal.** నేను కూడా అదే చెప్పాను. ఈ రోజు ఇరిగేషన్ డిమాండ్స్ పైన You are trying to raise some issue. నిన్న మీకు ఆన్సర్ రాలేదన్నారు. I said you can continue it. ఈ రోజు ఇరిగేషన్ డిమాండ్స్ మీద మీరు మాట్లాడండి. The Government is ready to reply. You can avail that opportunity. నిన్ననే డిమాండ్స్ కూడా మూవ్ అయ్యాయి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్‌సార్, ఈరోజు హౌజ్ నడవకుండా చేయాలనే ఉద్దేశ్యం మాకు లేదు. ఆ అవసరం కూడా మాకు లేదు. ఎందుకంటే ఇతర ప్రధానమైన అంశాలు చర్చకు వస్తాయి కాబట్టి. రావాలని కూడా కోరుకుంటున్నాము. అయితే నిన్న మేము ఒక ఇంపార్టెంట్ ఇష్యూ రేయిజ్ చేసిన తరువాత దానిపైన మేము కొన్ని ఖచ్చితమైన ఆధారాలను సభ ముందు పెట్టాము. అయితే ఇంతలో సభ అడ్జర్న్ అయింది. ఈ రోజు మళ్లీ ఇంకా కొన్ని ఫ్రెష్ పేపర్స్ కూడా మాకు వచ్చాయి. వాటిని కూడా తమరి ముందు పెడతామంటున్నాము. ప్రభుత్వం ఫైల్స్‌ను మీ ముందు పెట్టినట్లయితే, ఫ్లోర్ లీడర్స్ అందరం కూర్చొందాము. కూర్చొన్న తరువాత, తమరు ఏ డెసిషన్ తీసుకుంటారో చూసి, దానిపైన ఆలోచన చేస్తాము. తమరు suo motu గా అయినా చెప్పండి. ఇంతవరకు గవర్నమెంట్ హౌజ్‌లో ఒక్క డాక్యుమెంట్ కూడా పెట్టలేదు. వారు చెప్పిన దానికి మరికొన్ని ఆధారాలను ఈరోజు మీ ముందు పెడతామంటున్నాము. కాబట్టి గవర్నమెంట్‌ను కూడా రికార్డ్స్ పెట్టమనండి. ఇది ప్రజాధనం, ఎవరి సొత్తు కాదు.

మిస్టర్ స్పీకర్ : నిన్న కూడా మీరు ఇదే రిక్వెస్టు చేశారు. మీ దగ్గర ఉన్న సమాచారాన్ని ఇవ్వండి, I will forward it to the Government అని చెప్పాను. గవర్నమెంట్ ఏమన్నది, they said, they will come back to the House.

(అంతరాయం )

మీరు ఇచ్చిన సమాచారాన్ని ఎగ్జామిన్ చేయించి, they said they would come back to the House after examining. అంటే ఇష్యూ క్లోజ్ కాలేదు. నిన్న కూడా అదే చెప్పాను. మీ దగ్గర ఉన్న సమాచారాన్ని ఇవ్వండి, I will forward it to Government.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, నిన్న అయితే నేను అసెంబ్లీలో లేను. శ్రీపాదసాగర్ ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో చర్చ జరిగింది, దానిపై తెలుగుదేశం పార్టీకి సంబంధించి కొంత మంది సభ్యులు ఏవో డాక్యుమెంట్స్ తీసుకుని వచ్చి ఎస్టిమేట్స్‌లో ఏదో తేడా ఉందని చూపించే ప్రయత్నం చేశారు. ఆ డాక్యుమెంట్స్ మీకు ఇస్తే, మీరు గవర్నమెంట్‌కు పంపించి, ఎంక్వయిరీ చేయిస్తామని చెప్పారని నేను విన్నాను. మామూలుగా ఇటువంటి పరిస్థితి ఎప్పుడు వచ్చినా, ప్రతిపక్షానికి సంబంధించి ఏదో ఒక డాక్యుమెంట్ ఉంటే, సభ్యులందరికీ సంబంధించి ఏదైనా ఈ డాక్యుమెంట్ fool-proof డాక్యుమెంట్ అనే నమ్మకం ఉంటే, ఆ డాక్యుమెంట్‌ను authenticate చేసి ~~ఈ~~ డాక్యుమెంట్, to the best of my knowledge totally correct అని తన ఎండార్స్ చేసి, authenticate చేసి మీ ద్వారా గవర్నమెంట్‌కు పంపిస్తే, గవర్నమెంట్ తప్పనిసరిగా దానిని వెరిఫై చేసి, ఆ వెరిఫికేషన్ తర్వాత వచ్చిన రిపోర్టును కాని, ఫైండింగ్స్‌ను గాని మళ్లీ స్పీకర్‌గారి ముందు గాని, సభ ముందు పెట్టడం గాని ఇప్పటి వరకు ఉన్న ఆనవాయితీ. నిన్న ఈ పర్టిక్యులర్ సబ్జెక్టు మీద సమస్య వచ్చింది అన్నప్పుడు, నిన్న అయితే నేను సభలో లేను. You are aware యు.ఎస్.ఏ. ప్రెసిడెంట్ విజిట్ వల్ల కొంత ఎక్కువగా బిజీ ఉన్న మాట వాస్తవమే. దీనికి సంబంధించి నిన్న రాత్రి ఎనిమిది గంటలకు అనుకుంటా, ఫైల్స్ అన్ని తెప్పించి, along with the Ministers and all the officers concerned, అందర్నీ కూర్చోబెట్టి చూశాను. వారు చేసిన ఆరోపణల్లో వాస్తవం ఉందా లేదా అనే విషయం చూడటం జరిగింది. దీనికి సంబంధించి న్యూస్‌పేపర్లో రిపోర్టు వచ్చిన మరుక్షణమే ఆగస్టు పది అనుకుంటా, ఆ రిపోర్టును డిపార్టుమెంట్‌కు పంపించి, అది వాస్తవమా కాదా ఎంక్వయిరీ చేయించమని ఫైల్‌లో వ్రాయడం జరిగింది. వారు ఎంక్వయిరీ చేసి, ఫలానా ఫలానా కారణాల వల్ల అంటే ఒరిజినల్‌గా 1 లక్షా 36 వేల ఎకరాలు అనుకున్నది రెండు లక్షల ఎకరాలు కావడం వల్ల, లేకపోతే స్టీలుకు సంబంధించి ప్రెజర్ పైప్స్ యొక్క కెపాసిటీ పెరగవలసిన అవసరం ఉంది కాబట్టి స్టీలుకు సంబంధించి........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఇదేమి పద్ధతయ్యా ? మాట్లాడమని అడిగేది మీరే, సి.ఎం.రెస్పాండ్ కావాలని అడిగేది మీరే. సి.ఎం.రెస్పాండ్ అయితే అబ్జెక్షన్ చేసేదీ మళ్లీ మీరే. నిజం వినడానికి స్థయిర్యం, ధైర్యం ఉండాలి. అలాగే మాట్లాడటానికి ధైర్యం ఉండాలి, వినడానికి ధైర్యం ఉండాలి.

అధ్యక్షా, ఫలానా ఫలానా కారణాల వల్ల స్టీల్ ప్లేట్ థిక్‌నెస్ పెరగడం లేకపోతే ఆయకట్టు పెరగడం, ఇటువంటి మూడు నాలుగు కారణాల వల్ల ఒరిజినల్‌గా రూ.900 కోట్ల చిల్లర అనుకున్నది పెరిగింది. అది కూడా లైన్ ఎస్టిమేట్ వరకే. లైన్ ఎస్టిమేట్ అంటే ప్రిలిమినరీగా చేసే ఎస్టిమేటే. లైన్ ఎస్టిమేట్ వచ్చినపుడే ఈ పర్టిక్యులర్ ప్రాజెక్టు తీసుకోవాలని డిపార్టుమెంట్ ఎస్.ఇ.కి పంపిస్తే, ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ కేవలం లైన్ ఎస్టిమేట్ మాత్రమే పంపించింది. ఆ లైన్ ఎస్టిమేట్‌ను కూడా డిటేల్డ్‌గా ఎంక్వయిరీ చేయించమంటూ మళ్లీ సెక్రటేరియట్ నుండి వెనక్కి పంపించాము డిపార్టుమెంట్‌కు. వాళ్లు దానికి సంబంధించిన డిటేల్డ్ ఎస్టిమేట్ పంపించారు. అందులో ఏ మాత్రం తప్పు లేదు అనేది తెలిసింది. నేను వార్తా పత్రికల్లో వచ్చింది చూసిన వెంటనే ఎంక్వయిరీ చేయించడం వల్లనే ~~ఈ~~ డిటేల్స్ అన్నీ వచ్చాయి. On the other hand, గవర్నమెంట్ అవసరమైన దాని కన్నా వార్తా పత్రికలు చూసి వెంటనే రెస్పాండ్ అయింది. ఇంతగా రెస్పాండ్ అయిన తరువాత అధ్యక్షా, నిన్న కూడా మా మంత్రిగారు గాని

లేకపోతే మరొకరు గాని దీనికి సంబంధించి మీ దగ్గర ఉన్న ఇన్‌ఫర్మేషన్‌ను authenticate చేసి, సంతకం చేసి, మాకు ఉన్న సమాచారం మేరకు ఇది కరెక్టు అని చెప్పి మీరు పంపించండి మేము ఎంక్వయిరీ చేయిస్తామని చెప్పారు. ఇందులో మేము దాచుకోవలసింది ఏమీ లేదు. మేము ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నాము. ఈ సంవత్సరం 63 వేల కోట్ల రూ.ల బడ్జెట్‌ను రాష్ట్రానికి సబ్మిట్ చేశాము. శాసనసభ ముందు ఉంచాము. ఈ బడ్జెట్‌ను ఖర్చు పెట్టేటప్పుడు ఎక్కడైనా ఏదైనా చిన్న ఇబ్బంది వచ్చింది అని ప్రతిపక్షం అంటే దానిని authenticate చేసి, దానికి సంబంధించి ఎంక్వయిరీ చేయించడానికి మాకు ఎటువంటి సమస్య లేదు. దాచుకోవలసిన అవసరం లేదు.....

(అధికారపక్షం నుండి హర్షాతిరేకం )

మేమల్లా అడుగుతున్నది.....

(డా.ఎన్. జనార్ధనరెడ్డి తన బ్యాగ్‌ను చూపిస్తూ, దీని నుండి కాగితాలు ఉన్నాయి అని అన్నారు. )

అధ్యక్షా, మేమల్లా అడుగుతున్నది ఏమిటంటే, ఇప్పటి ప్రతిపక్షం గతంలో తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉంది. అలా అధికారంలో ఒకే వ్యక్తి తొమ్మిది సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా ఉన్నందువల్లనో ఏమో ఇప్పటికీ వారు డైజెస్టు చేసుకోలేకపోతున్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నామనే ఆలోచన ఏ మాత్రం చేసుకోవడం లేదు. వాస్తవానికి మేము Right to Information Act తీసుకుని రావాలనుకున్నాము. అయితే ఇంతలో కేంద్ర ప్రభుత్వమే ఆ చట్టాన్ని తీసుకుని రాబోతున్నందున, దానినే మనం అడాప్ట్ చేసుకొందామనే ఉద్దేశ్యంతో అడాప్ట్ చేసుకున్నాము. కాబట్టి దాని ప్రకారం మీకు ఇష్టం వచ్చిన ఇన్‌ఫర్మేషన్, స్పెసిఫిక్‌గా ఫలానా ఇన్‌ఫర్మేషన్ కావాలని అడిగితే, గవర్నమెంట్‌కు సంబంధించి సమాచారమంతా చట్టపరంగా, చట్టబద్ధంగా ఇవ్వడానికి అవకాశం ఉంటుంది ఆ విధంగా అడగండి. అంతేకాని ఫైల్స్ స్పీకర్ ముందు పెట్టండి, లేకపోతే మా ముందు పెట్టండి, ఇంజనీర్లను మా దగ్గరకు పంపండి, మేము చెప్పినట్లు చేయాలి అంటే ఇదెక్కడి న్యాయం అధ్యక్షా? ప్రతి చోటా ఇదేనా? గవర్నమెంట్‌ను వాళ్లే రన్ చేస్తున్నారనుకుంటున్నారు......

డా.ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూలు ): సభకు అధికారం లేదా? సార్, సభను కించపరుస్తూ మాట్లాడుతున్నారు...

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఈరోజు కృష్ణా ట్రిబ్యునల్ ఢిల్లీలో హియరింగ్ జరుపుతున్నది. దాని ముందు ఏ అడ్వకేట్‌ను పెట్టాలో కూడా వారే చెపుతారు. ఫలానా అడ్వకేటు పనికి రాడు అంటారు. వీరు చెప్పిన అడ్వకేట్‌నే పెట్టాలి అంటారు. సుదర్శన్‌రెడ్డి అనే అడ్వకేటును పెడితే, అతను పనికి రాడంటారు. సుదర్శన్ రెడ్డి ఎలక్షన్ పిటిషన్లో మంచి అడ్వకేటు. కేసుల్ని తీసుకోమని ఆయనకు చెప్పించడానికి నా దగ్గరకు చాలా మంది కాంగ్రెస్ సభ్యులు రికమండేషన్ కొరకు వచ్చేవారు, when he was practising. అటువంటి మనిషిని మేము అడ్వకేటుగా పెట్టి మంచి పని చేశాము. మా దృష్టిలో మంచి అడ్వకేటు. ఆ అడ్వకేటు కూడా కొత్తగా చెప్పింది ఏమీ లేదు, కృష్ణా వాటర్‌కు సంబంధించి అంతకు ముందు ట్రిబ్యునల్ ఏ విధంగా జడ్జిమెంట్ ఇచ్చిందో, ఆ తీర్పు మేరకే ఒక కమిట్‌మెంట్ లెటర్ ఏదో ఇచ్చారు. ఇచ్చినంత మాత్రానే ఆ అడ్వకేటు పనికిరాడు అంటారు. Afterall, Sudershan Reddy is not a number one Advocate there. ఢిల్లీలో మరొక సీనియర్‌ని కూడా పెట్టడం జరిగింది. ఎవర్ని పెట్టాలి, ఎవర్ని తీసేయాలి, ప్రతి విషయం మేము చెప్తుతాము, మేము చెప్పినట్లుగానే చేయాలన్నది వారి ఉద్దేశ్యం. వారి ఉద్దేశ్యమల్లా, మేము అసెంబ్లీలో ఏదో మాట్లాడుతాము, ఇంజనీర్లను ఫైల్స్ తీసుకుని మా దగ్గరకు రావాలి అంటారు. అడ్మినిస్ట్రేషన్‌లో వారు లేరు అనే విషయాన్ని మర్చిపోతున్నారు. దయచేసి, come to the realities. ఈరోజు ఈ అంశం మీద ఎక్కువసేపు మాట్లాడటానికి నాకేమి అభ్యంతరం లేదు. అన్ని విషయాలు కూలంకషంగా మాట్లాడటానికి నాకైతే ఇష్టంగానే ఉంది. కాని ఈరోజు అమెరికా ప్రెసిడెంట్ బుష్ వస్తున్నారు కాబట్టి నేను మరో అయిదు నిమిషాల్లో బయల్దేరవలసి

ఉంది. నేనల్లా కోరేదేమిటంటే, చాలా కష్టపడి, చాలా పద్ధతిగా ఎప్పుడూ ఎవరూ ఊహించని విధంగా ఇరిగేషన్ ప్రోగ్రామ్ తీసుకున్నాము. We are calling it an Irrigation Mission. ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేయగల్గుతామని మేము కూడా ముందు అనుకోలేదు. నేను ముఖ్యమంత్రి కానప్పుడు కూడా ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తామని ఊహించలేదు......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

రాష్ట్రంలో శాశ్వత ప్రయోజనాలు కల్గించే విధంగా ఉండాలనే ఉద్దేశ్యంతో, ఈరోజు మేము చేసే పనుల వల్ల భావి తరాల వారికి ప్రయోజనం కల్గించాలనే ఉద్దేశ్యంతో ఇంత.....

డా.ఎన్. జనార్ధన రెడ్డి : మేము కూడా ఇంత పెద్ద ఎత్తున ధనయజ్ఞం జరుగుతుందనుకోలేదు.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తుంటే, వారు ప్రతి రోజూ ఏదో బురద చల్లే కార్యక్రమంగా చేస్తున్నారు. ఏ ప్రాజెక్టు దగ్గర అయినా తప్పు జరిగితే చూపించండి అని ప్రతి ప్రాజెక్టుకు సంబంధించి డిస్కషన్ పెట్టాము. అదే విధంగా యల్లంపల్లి, శ్రీపాదసాగర్ ప్రాజెక్టులకు సంబంధించి కూడా డిస్కషన్ జరిగింది. అయితే ఆ రోజున తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వాళ్లు అక్కడకు పోతే, ఆ రోజు కూడా మా ఇంజనీర్లు అన్నారు దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఉంటే ఇవ్వండి అని. ఆ రోజున ఈ డాక్యుమెంట్ లేనే లేదు. ఇప్పుడు ఏదో కొత్తగా మళ్లీ తయారుచేసుకున్న డాక్యుమెంటో ఏమో నాకు తెలియదు కాని, నేను ఎంక్వయిరీ చేయిస్తాను, మీరు దానిని authenticate చేసి పంపండి, నూటికి నూరుపాళ్లు ఎంక్వయిరీ చేయిస్తాను. .....

డా.ఎన్. జనార్ధన రెడ్డి : మీరు రిజైన్ చేయండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : మేము రిజైన్ చేయాలి, మీరు వచ్చేయాలి. మేము ఎంత అర్జంటుగా పోతే, మీరు అంత అర్జంటుగా రావాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు. రిజైన్ చేయమని రోజుకు ఎన్నిసార్లు అడుగుతారయ్యా మమ్మల్ని? మీ బాధ అర్థమవుతున్నది. రిజైన్ చేయి, రిజైన్ చేయి....

డా.ఎన్. జనార్ధన రెడ్డి : తప్పు చేసినప్పుడల్లా అడుగుతాము....

డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : అరే, ఊరోకయ్యా, విశాఖపట్టణంలో డబ్బు పంచింది మీరు.

ఉ. 9.00

అధ్యక్షా, విశాఖపట్నంలో డబ్బులు పంచింది వాళ్లు. వాళ్లు డబ్బులు పంచి, వాళ్లు ఓట్లుకొనుక్కుంటే మేము రిజైన్ చెయ్యాలా? భలే వాడివయ్యా నువ్వు (డా.ఎన్. జనార్థన రెడ్డి). ఏదో విధంగా హౌస్‌ను ఆపెయ్యాలని వాళ్ల ఉద్దేశ్యం. అల్టిమేట్‌గా నీ ఉద్దేశ్యం ఒక్కటే జనార్ధన రెడ్డి! మేము ప్రాజెక్టులు కడుతుంటే, ఆ ప్రాజెక్టులు రెండు, మూడు సంవత్సరాలలో, మళ్లీ ఎన్నికలు వచ్చేసరికి పూర్తి అయితే, ఆ ప్రాజెక్టుల వల్ల మాకు మంచి పేరు వస్తే , ఆ మంచి పేరును తగ్గించే ప్రయత్నం చెయ్యాలని వాళ్ల ప్రధానమైన ఉద్దేశ్యం. ప్రతి రోజు ఏదో ఒకటి తీసుకొస్తున్నారు. మేము ఒక మంచి కార్యక్రమాన్ని తీసుకొస్తున్నాము, ఇటువంటి మంచి కార్యక్రమానికి అందరి సహకారం కోరుతున్నాము. దయచేసి రాళ్లు వేసే కార్యక్రమం చెయ్యొద్దని మనవి చేస్తున్నాము. రాళ్లేసే కార్యక్రమాన్ని ఆపితే మరింత వేగవంతంగా మరిన్ని మంచి కార్యక్రమాలను చేపడుతాము. వాళ్లు తొమ్మిది, పది సంవత్సరాలు అధికారంలో ఉండి, ఒక్క రాయి ఇక్కడ నుండి అక్కడ పెట్టలేదు ఒకప్రాజెక్టుకు సంబంధించి. మేము ప్రాజెక్టులు కడుతుంటే చూసి సంతోషించండి. అంతేకాని, రాళ్లు వెయ్యొద్దు. ప్రతిరోజూ ఏదో ఒకటి తీసుకొచ్చి , బురద జల్లే కార్యక్రమం

చెయ్యొద్దని మనవి చేస్తున్నాను. ఇవ్వాల్టికి కూడా మనం ప్రాజెక్టులు కట్టకపోతే భావితరాలు మనల్ని క్షమించవుని మనవి చేస్తున్నాను. మేము ట్రాన్స్‌పరెంట్‌గా అడ్మినిస్ట్రేషన్‌ని రన్ చేస్తున్నాము. వాళ్ల ఏ మాదిరిగా కమీషన్లు కొట్టారో, అదే విధంగా మేము కూడా తీసుకుంటున్నామనే ఆలోచన మంచిది కాదు. మీరు ఏ విధమైన ఎవిడెన్స్ అయినా ఇవ్వండి, మేము ఎంక్వయిరీ చేయిస్తాము. ఎవరు తప్పు చేసినా చర్య తీసుకోడానికి ఏ విధమైన అభ్యంతరం లేదు. ప్రాజెక్టులు ఆగిపోవాలని వాళ్ల ఉద్దేశ్యం. ప్రాజెక్టులు ఆగిపోవాలని ఎంత వీలైతే అంత చేస్తున్నారు. అది మంచిది కాదు. ప్రజలు క్షమించరు. మంచి పనులను ఆపొద్దని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, I want to leave the House because President Bush is coming.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

MR. SPEAKER: With regard to the Government stand they made it very clear. They asked you to send the papers. They will get them examined and come back to the House.

Sri AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : On what rule?

MR. SPEAKER: The House is in a state of pandemonium. There was demand coming from that side.

(INTERRUPTIONS)

Narasimhaiah garu, you have already spoken, after him I will come back to you.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నిన్న సుమారు ఒకటిన్నర గంట ముందు సభ వాయిదా పడింది. ఈరోజు క్వశ్చన్ అవర్, జీరో అవర్, 204లు ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు. రైటు టు ఇన్‌ఫర్మేషన్ అనేది already it was passed as a bill. అది మనకు పూర్తిగా వరిస్తుంది. క్యాటగారికల్‌గా ఉన్నాయి కాదా! మేము ఇంత హెజిటేట్ చేస్తున్నప్పుడు సుమోటోగా మీరు కూడా పిలవాలి. Because it is an act. It is a Constitional Right. నేను అనేది ఏమిటంటే, అటు వైపు నుండి తెప్పించండి. కాన్స్‌టిట్యూషనల్ రైటగా ప్రతి పౌరుడు వివరాలు తీసుకునే పరిస్థితి ఏర్పడిన తరువాత..... కొన్ని పేపర్లు ఉన్నాయి, పంపిస్తామని చెబుతున్నారు. దానిని సర్టిఫై చెయ్యండి. దానిని సర్టిఫై చేసి ప్రభుత్వానికి పంపిస్తే, ప్రభుత్వం వైపు నుండి మళ్లీ ఎగ్జామిన్ చేసి, అది తప్పు అని పంపించే దానికంటే, వాళ్లే చెబుతున్నారు. దేశ భద్రతకు సంబంధించి, రాష్ట్ర భద్రతకు సంబంధించి నిగూడంగా ఉంచవలసిన అవసరం లేదు. పబ్లిక్ మనీ ఇన్‌వాల్వ్ అయి ఉంది. పబ్లిక్ మనీ ఇన్‌వాల్వ్ అయినప్పుడు మంత్రులో మరొకరో ఒకసారి చేసారని కాదు. ఇ.పి.సిలో ఇంటర్నల్ బెంచ్ మార్క్ కు సంబంధించి దానంతట అదే మూడు వందల పైచిలుకు కోట్లకు మారాయి, ముఖ్యమంత్రి గారు చెప్పారు. భేషజాలకు పోకుండా పూర్తి వివరాలు తమరి దగ్గరకు తెప్పించాలని మనవి చేస్తున్నాను. If anything is wrong..... ఇప్పుడు ఎవరైతే చూపిస్తున్నారో, they are liable for anything వీటిని అసర్టైన్ చెయ్యండి. వారు ఇన్ని చెబుతున్నప్పుడు ప్రభుత్వం నుండి రావాలి. వీటికి సంబంధించి మీరు క్లియర్‌గా ఆలోచించండి. ప్రభుత్వం దాంట్లో తప్పు ఉందని కాదు, మేము బయట పెడతామంటున్నారు. ఆ బయట పెట్టేది ఏదో ఎగ్జామిన్ చేసే దాని కంటే మీ దగ్గర పెట్టమంటున్నాము. We are entitled. This House is supreme. రెండవది, దీనిని ఆ రకంగా సమప్ చేయాలని మనవిచేస్తున్నాను. నిన్న ఆగిపోయిన దానిని మళ్లీ మొదలు పెట్టారు. దీనికి కొంత ఫుల్ స్టాప్ పెట్టించాలని, క్వశ్చన్ అవర్, జీరో అవర్, 304లు నడిపించండి.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Narasimhaiah garu was raising a technical point and that is why I have given him opportunity.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మొదటిగా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు, నిన్న దాని పైన రియాక్ట్ అయినందుకు. నేను నిన్నటి నుండి వెయిట్ చేస్తున్నాను. వారికి ధన్యావాదాలు. నిన్న జరిగిన డిబేట్ విషయంలో మా దగ్గర ఒక కాగితం ఎక్స్‌ట్రా పెట్టుకున్నాము. మాకు తెలుసు ఏదో చేస్తారని అందుకే ఫైనల్‌గా ఇంకొక కాగితం పెట్టుకున్నాము. అదే చూపెడదామనుకున్నాను. దురదృష్టం ఏమిటంటే, ముఖ్యమంత్రి గారు చెప్పేసి వెళ్లిపోయారు. నేను ఫైల్స్ అన్నీ చూసాను, మీటింగ్స్ పెట్టాను అని అన్నారు. అదే ఫైలుకు సంబంధించిన కాగితం ఇది. ఆ ఫైల్‌లో చీఫ్ ఇంజనీరు ఇది 1366 కోట్ల రూపాయలకు సంబధించిన ఎస్టిమేట్స్, report accompanying .....

(ఇంటరప్షన్స్)

నేను అయిదు నిమిషాలు తీసుకుంటాను. Report accompanying the cost of estimates of stage.I, phase.I work. అని స్పెసిఫిక్‌గా చీఫ్ ఇంజనీరు గారి సంతకంతో, 13.3వ తారీఖు నాడు వీళ్లు గవర్నమెంట్‌కు పంపించిన కాగితం. దాంట్లో ఒక పేరా చదువుతాను. దాంట్లో క్లియర్‌గా ఏమి చెప్పారంటే under the present phase.I, phase.II, the original plan was creation of estimated potential of one lakh and thirty six thousand acres కాని ఆ తరువాత దీనిని రెండు లక్షలకు పెంచాము, పెంచిన తరువాత ..

ఉ. 9.10

MR. SPEAKER: Devender Goud garu, you are mentioning that issue. You wanted to make a mention. I have given opportunity. The issue before the House is do I allow a debate on this? Janardhan Reddy garu, please resume your seat. I have to make certain things clear. The issue before the House is do I allow a debate? Your demand is files have to be placed before the Speaker. నర్సింహయ్య గారు గాని, మీరు గాని ... ఈ సబ్జెక్ట్ పైన చర్చకు ఎలవ్ చెయ్యాలా లేకుండా ఈ సమస్యకు పరిష్కారం చెప్పాలా?

(INTERRUPTIONS)

Your demand is to place the files before the Speaker. You are giving the gist of some important information available with you. The question before the Chair is, do I allow a discussion on what you are trying to say or do I take action on your request? This is the matter before me. మీరు ఒక డిమాండ్ పెట్టారు. నేను మాట్లాడాతు, మీరు మాట్లాడతాను అంటే I am allowing the discussion. Should I allow discussion on that? It is not. నర్సింహయ్య గారు క్వశ్చన్ అవర్‌ని కంటిన్యూ చెయ్యమని చెప్పారు. మీ డిమాండ్ ఉంది కాబట్టి ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ స్టాండ్‌ను చెప్పారు. The Chief Minister has stated that this is the Government stand. You are trying to reiterate that the files have to be kept with the Speaker. The matter is very clear now. I am not getting into the subject. మీరు సబ్జెక్ట్ పైన మాట్లాడాలంటే ఈరోజు డిమాండ్స్ ఉన్నాయి. You are well within your limits. ఒక పేరా చదువుతాను, ఒక పేజ్ చదువుతానంటే that is not the question here. మీరు పూర్తిగా చదవండి. I don't want half debate. సగం డిబేట్ అవసరం లేదు. ఈరోజు డిమాండ్స్ ఉన్నాయి. In the demands, you can take it up. But the question is that the matter is before me. The matter is before the Chair. I have to look into it. You leave it there. మనం ఫస్ట్ అవర్‌లో ఉన్నాము. నిన్న ఒక డిమాండ్ పెట్టారు. Now, the matter is before me.

(INTERRUPTIONS)

Abundantly, I am making it clear. We are again deviating from the main subject. You are making a request to the Chair to call for the files. Now, that is the issue before the Chair. For that, the Government has reacted. They have said, "you authenticate and send the papers. They will examine it and come back to the House." సబ్జెక్ట్ పైన మాట్లాడాలంటే, ఈరోజు డిమాండ్స్ ఉన్నాయి. You can take it up. We will leave it here now. I have tried to enlighten you. You take it up from this point Devender Goud Garu.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు అరగంట సేపు మాట్లాడారు. అనేక విషయాలు చెప్పారు. నేను అందులోకి పోదలచుకోలేదు. You must also give me an opportunity. మా దగ్గర ఉన్నటువంటి ఇన్‌ఫర్మేషన్ తప్పుగా కోట్ చేసారని అంటున్నారు. కనీసం అదైనా కరెక్ట్ అని చెప్పుకునే అధికారం మాకు లేదా? స్టీల్ రేటు ముప్పై నాలుగు వేలరూపాయలు , 1366 కోట్ల లో ముప్పై నాలుగు ఉంది, 1700కు చేసినా కూడా ముప్పై నాలుగు వేలే ఉంది. దాంట్లో ఏ డిఫరెన్స్ లేదు. చాలా ఘోరంగా ఉంది. ఈ 1366 కోట్ల రూపాయల ల్యాండ్ అక్విజిషన్ కాగితంలో అదే విధంగా 1700 చేసిన కాగితంలో ఫిగర్స్ మార్చారు తప్ప ....

MR. SPEAKER: Now, you made your point clear. Now what is your demand? మీరు చెప్పారు కదా! మీరు మీ అభిప్రాయాలను చెప్పారు. You want the files to be placed before the Speaker. That has been your request.

SRI N. KIRAN KUMAR REDDY (Vyalpadu) : Speaker Sir, I am on a Point of Clarification. I would like to quote Page 973 of Kaul and Shakdher.

"If a Member quotes from a paper or document, whether public or private, he must be asked to lay it on the Table. Before laying it on the Table, the Member has to submit a paper or document to the Speaker for perusal and it is treated as paper laid on the table only after the Speaker has accorded the necessary permission. But the Member is not allowed to lay on the Table the private correspondence of another Member.

Unless a Member has quoted from a document in the House, he is ordinarily not permitted to lay it on the Table. A Member is not required to lay on the Table a document, if the House is satisfied with the oral statement of the Member. Where a Member has only referred to a document and not actually quoted any portion therefrom, he is not required to lay it on the Table".

కోట్ చేస్తే ఫరవా లేదు. Once he is reading the document, he has to lay in front of the Speaker with the permission of the Speaker. మీరు పదే పదే చెప్పినా కూడా, ఏదో ఒక పేపర్ పట్టుకొని వచ్చి గొడవ చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు క్లియర్‌గా చెప్పారు. మీరు సంతకం చేసి ఇవ్వండి, మేము వెరిఫై చేసి హౌస్‌కి ఇస్తామని అన్నారు. దాని కంటే ఇంకేమి కావాలి?

(INTERRUPTIONS CONTINUED)

MR. SPEAKER: What else do you need? The Chief Whip has just read out the procedure. This is the procedure to be adopted and I have also made it very clear. మీ దగ్గర ఉన్న సమాచారాన్ని, డాక్యుమెంట్స్‌ని, you please send it to me and I will send it to the Government. These are the practices. మీ దగ్గర ఉన్న సమాచారాన్ని when you bring it to the House, there are procedures to be adopted.

(INTERRUPTIONS)

జనార్థన రెడ్డి గారు! ఇంకా చదివి వినిపించేది ఏమిటి? That is the issue which has been enlightened here. It is not somebody's information. It is the practice which has to be adopted. ఈ ప్రొసీజర్ అడాప్ట్ చెయ్యండని చెప్పారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సార్, ఇదే హౌస్‌లో తమరి సమక్షంలో శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి డిస్కషన్ వచ్చింది. స్కాన్స్కా కంపెనీ బోగస్ డాక్యుమెంట్స్ పెట్టారు. హౌస్‌కి ఇన్‌ఫార్మ్ చేస్తామని చెప్పారు. ఎన్ని రోజులైంది? ఈ ప్రభుత్వం ఏమి చేస్తుంది? కనీసం మీ దగ్గరకు అయినా తీసుకుర మ్మనండి with a recorded proof.

MR. SPEAKER: You have made your request. The matter is before me and I will examine. Now, we will leave it here. On the question now. That is enough. You have made your request.

డా.జి. విజయరామారావు: స్పీకర్ సార్, ఈ అంశం మీద నిన్నటి నుండి రబస జరుగుతుంది. సభా సమయం చాలా వృధా అయ్యింది. రెండు పక్షాలు మీ దగ్గర ఫైల్స్ పెట్టమని అడుగుతున్నారు. మీ దగ్గర ఫైల్స్ పెట్టడానికి ఇబ్బంది ఏమిటి? మీరే క్లోజ్ చెయ్యాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, చాలా విషయాలు ప్రస్తావనకు వచ్చాయి.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : అధ్యక్షా, నిన్న సభాసమయం వృధా అయ్యింది. దాదాపు ఒకటిన్నర గంట ముందు సభ అర్థాంతరంగా వాయిదా పడింది. తరువాత ఫోర్ లీడర్స్ ఒపీనియన్ తీసుకుంటారు అనుకున్నాము, కాని తీసుకోలేదు. చాలా బాధ కలిగింది. ఈరోజుకూడా ఎందుకు చర్చిస్తున్నాము ఎలా చర్చిస్తున్నాము అనే అంశం వేరు అయినప్పటికీ మా అభిప్రాయాన్ని బయట చెప్పాము. శ్రీపాదసాగర్ ప్రాజెక్టు విషయంలో టెండర్స్ పిలిచిన దాంట్లో ఏ రకమైన లోపాలు జరిగాయనేది మంత్రి గారు వ్యక్తం చేసారు. టి.డి.పి వాళ్ల దగ్గర నుండి ఫైల్స్ తెప్పించుకోండి. టి.డి.పి వాళ్లు ఇస్తామంటున్నారు కదా!
ఉ.9.20

సమాచారం తెప్పించుకుని, మిగతా సమాచారం విషయంలో సమాచార చట్టం వచ్చింది కాబట్టి ఫైల్సు తెప్పించుకుని సమస్యకు పరిష్కారం ఇస్తే బాగుంటుందని, పదే పదే ఈ హౌసు టైముని వృధా కాకుండా గందరగోళం కాకుండా చూస్తే బాగుంటుందని మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, నిన్న ప్రశ్నకు చాలా స్పష్టంగా సమాధానం చెప్పాను.

( తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం)

I will come to that. అధ్యక్షా, నిన్న చాలా స్పష్టంగా, క్రానలాజికల్‌గా సమాధానం చెప్పినప్పటికీ మళ్లీ రాద్ధాంతం చేస్తున్నారు. నాకేం అభ్యంతరం లేదు. కాని నిన్న హౌసులో మా వద్ద ఆధారాలున్నాయని చెప్పారు. వెంటనే సమాధానం చెబుతూ, ఆ ఆధారాలు పంపించండి, గతంలో ఎంక్వయిరీ చేశాము, ఇది కూడా ఎంక్వయిరీ చేస్తాము, పంపించండి అని చెప్పాము. ఆ కాగితాలు మీరు పంపలేదు ఈ హౌసులో. బయటకు వెళ్లి ప్రచారం నిమిత్తం న్యూస్ పేపర్సు వారికి ఇచ్చారు, ఏదో తప్పు జరిగినట్లు. ఈ రోజు ఇంకో కాగితం ఉందని చెబుతున్నారు, ఆథెంటికేషన్ చేసి, మీకు పంపించినట్లయితే ఇప్పటికైనా ఎంక్వయిరీ చేసి, సబ్జెక్టు పూర్వాపరాలు ఎంక్వయిరీ చేస్తాము. దీనిలోపల ఏ అవకతవకలూ జరగలేదు. ఎస్.ఇ. గారు మాత్రం ఐ.బి.ఎం. మార్కు పెట్టడంలో పొరబాటు చేశారు. Within 48 hours, it was rectified. 1 లక్షా 36 వేలు కేటాయించడంతో 2 లక్షల ఎకరాల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో ఎటువంటి పొరబాటూ లేదు. కొత్తగా దీని మీద చర్చించవలసినది ... ....

(అంతరాయం)

ఎస్టిమేట్సులో ఏవైతే ఉన్నాయో దానిని పరిశీలిస్తే తెలుస్తుంది. ఇందులో ఏ మాత్రం లొసుగు లేదని స్పష్టంగా చెబుతున్నాను. ఏవైనా కాగితాలు ఉంటే మీకు పంపించమని చెప్పండి. We will come back to you.

( తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం పక్షాలకు చెందిన సభ్యులు లేచి గట్టిగా అభ్యంతరాలు వ్యక్తం చేశారు)

MR. SPEAKER : Now question hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## డి.ఎస్.సి. పరీక్ష నిర్వహణ

ప్రశ్న నెం.111(5265)

సర్వశ్రీ/శ్రీమతి వి. నరేందర్ రెడ్డి(మహబూబాబాద్), పి. సుజాత (ఆచంట), సిహెచ్. బాబు రమేష్ (ఎల్లవరం), ఎ. ఉమామాధవరెడ్డి (భువనగిరి), ఆర్.పి.భాంజ్‌దేవ్ (సాలూరు), జి.ఎస్.ఎస్.శివాజి (సోంపేట), పి. రంగనాయకులు (హిందూపురం) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. రాష్ట్రంలో 2004, మే నుండి డి.ఎస్.సి., నిర్వహించని కారణంగా అనేక ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, తదుపరి డి.ఎస్.సి.ని ఎప్పుడు నిర్వహించడ మవుతుంది?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి) :**

అ. అవునండీ.

ఆ. వీలైనంత త్వరగా డి.ఎస్.సి. ని నిర్వహించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

(INTERRUPTIONS CONTINUED FROM THE MEMBERS BELONGING TO TDP)

MR. SPEAKER : The Minister has made it very clear. He said , "You send the Documents. We will examine it and come back to the House". Now, we will leave it here. Please cooperate. Take your seats. The House is adjourned for ten minutes.

(Then the House adjourned at 9.24 a.m.)

( విరామానంతరం సమావేశం తిరిగి ఉ . 10 . 34 లకు ప్రారంభమయింది )
( గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)

MR. SPEAKER: All the questions are deemed to have been answered.

(INTERRUPTIONS FROM SRI NOMULA NARASIMHAIAH & DR. N. JANARDHAN REDDY)

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, లక్ష్మయ్యగారిని ఒక మాట చెప్పమనండి .

డా ఎన్ . జనార్ధన రెడ్డి : సార్, ఏమి చెబుతారో, చెప్పమనండి .

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారూ, జనార్ధన రెడ్డిగారూ, the first hour is meant for question hour. Inspite of my appeals, it is not happening. So you lose the question hour. ~~ఈ~~ విధంగా చేస్తే ప్రశ్నలు పోతాయి . అల్లరి చేస్తే ప్రశ్నలు పోతాయి . మొదట క్వశ్చన్‌వర్ ఉంది . పర్మిషన్ కావాలని మీకు చెప్పాను . అయామ్ సారీ. రెండు గంటలు పోయాయి .

( టిడిపి, సిపి ఐ, సిపి ఐ ఎం, బిజెపి, ఎం ఐ ఎం గౌరసభ్యులు తమస్థానాలలో నిలబడి ప్రశ్నలు పోస్ట్‌పోన్ చేయాలని గౌరవ స్పీకర్‌గారిని కోరసాగారు )

MR. SPEAKER: I am sorry, I have already announced that all the questions are deemed to have been answered. నిన్న మీరు లేవనెత్తిన ఇస్యూ - I have made it very clear. మీ దగ్గర ఉన్న సమాచారం ఇచ్చి

పంపండి . You leave it to the Speaker; I will seek the report from the Government. I will examine both the issues and come back to the Floor Leaders.

డా ఎన్ . జనార్ధన రెడ్డి : సార్, గత అసెంబ్లీలో మేము ఇచ్చింది ఏమయింది ? ఇంతకుముందు ఇచ్చింది ఏమయింది ? ఇప్పుడు ఇస్తే ఏమవుతుంది ?

MR. SPEAKER: I will come back to you. Kindly cooperate. మీ దగ్గర వున్న సమాచారం నాకు పంపండి . వెంటనే I will seek the report. నేను ప్రభుత్వం నుండి రిపోర్టు తెప్పించి I will come back to you. The chair cannot help you more than this.

డా ఎన్ . జనార్ధన రెడ్డి : సార్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు .

MR. SPEAKER: I have made it abundantly clear. You leave the matter to the Speaker. నేను స్పష్టంగా చెప్పాను . మీ దగ్గర వున్న సమాచారం నాకు పంపండి . Definitely, I will seek the report from the Government and come back to you. I cannot help you more than this.

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు ' ధనసేకరుడికి కమీషన్ల ఆరాటం, ధనసేకరుడికి ముడుపుల ఆరాటం, నా కమీషన్ 400 కోట్లు ' అన్న ప్లే కార్డులు ధరించి పోడియం వద్దకు వచ్చారు . రు . 400 కోట్ల ప్రజాధనాన్ని కాపాడండి అని నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : ఇంకా 304 లు ఉన్నాయి .

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మేము ఫైల్స్ పెట్టమని అడిగాము . మీరు ఆ రిపోర్టు తెప్పిస్తామని అన్నారు . ఈ రోజు ఫైల్స్ పెట్టండి .

మిస్టర్ స్పీకర్ : మీ దగ్గర వున్న సమాచారం నాకు పంపండి . Definitely, I will seek the report and come back to you.

శ్రీ ఎం . ఏ గఫూర్ (కర్నూలు) : సార్ రు . 400 కోట్ల కుంభకోణం ఫైలు మీ దగ్గర పెట్టమని అంటున్నాము . ఎలిగేషన్స్ వస్తున్నాయి . నిజాయితీగా ఉంటే ఎందుకు భయపడాలి ? What is wrong in it?

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, మేము కన్సిస్టెంట్‌గా చెబుతున్నది ప్రభుత్వం నుండి వారికి ఉన్న సమాచారం ప్రకారం ఇందులో జరిగిన లొసుగులు , లోపాల గురించి తమకు సమాచారం ఇస్తే , దానితోపాటు ఫలానా ప్రశ్నలకు సమాధానం కావాలని ప్రభుత్వం నుండి ఆశిస్తున్న ప్రశ్నల రూపంలో ఇస్తే మీరు ప్రభుత్వానికి తగువిధంగా సంజాయిషీ వీలున్నంత త్వరగా అడిగి తప్పకుండా ఆ రెండు మీ దగ్గర పెట్టుకుని చూచి శాటిస్‌ఫై అయితే ఫరవాలేదు . లేకపోతే సభకు వచ్చి చెప్పాల్సినది చెబుతాము . వారికి ప్రభుత్వం ఆ రకంగా వ్యవహరించిడానికి మేము సిద్ధంగా ఉన్నామని చెబుతున్నాను . వారు అలాకాదు . ఆఫీసర్స్ ఇక్కడే వున్నారు . ఫైల్స్ ఇప్పుడే తెచ్చి చూపించాలి, ఆ వ్యవహారం అవసరంలేదు, నోట్ ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు . ఈ రకమైన విషయానికి ప్రభుత్వం అంగీకరించదు, ఫైల్స్ ఇక్కడకు తెచ్చి ఇక్కడే

సెక్రటేరియట్ నడిపించే పద్ధతి ఎక్కడా జరగలేదు . ఇక ముందు కూడా ఎక్కడా జరిపించే వ్యవహారం కాదు . మీరు నిన్నటి నుండి మాట్లాడుతున్న క్రమంలో మీ దగ్గర ఉన్న సమాచారం స్పీకరుగారికి పంపండి. మీకు రిటెన్‌గా సమాచారం ఇచ్చినట్లు నాకు సమాచారం లేదు .

ఉ.10.40

అది మీరు చెప్పాలి. ఇప్పుడైనా మీరు సమాచారం తెప్పించుకోండి, గవర్నమెంట్‌ను అడగండి. మీకు సంపూర్ణమైన హక్కు వుంది ఆ విధంగా అడిగేందుకు. అప్పుడు గవర్నమెంట్ మీకు స్పష్టమైన సమాధానం చెప్పేందుకు వీలుంటుంది. ఆ రెండు సమాధానాలూ చూసి తమరు మరీ ఎక్కువగా వ్యవధి తీసుకునేలా కాకుండా రీజనబుల్ టైమ్‌లోపల తమకు ఇన్‌ఫర్మేషన్ వచ్చేలా తమరు ప్రభుత్వాన్ని ఆదేశించండి, మేము సిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఇన్‌ఫర్మేషన్ రాగానే వారం రోజుల లోపల ఐ విల్ కమ్ బ్యాక్ టు యు.

( తిరిగి అంతరాయం )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు (కుప్పం ) : అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడినపుడు చాలా స్పష్టంగా 1.36 లక్షల నుంచి 2.00 లక్షల వరకూ పెంచామని, కాబట్టి ఈ ఎస్టిమేట్లు పెరిగాయని అంటున్నారు. దీనివల్ల 11 క్యూసెక్స్ నుంచి 22 క్యూసెక్స్ వరకూ వెళ్లింది. దీనివల్ల ఈ పైప్‌లైన్స్, ఇవన్నీ పెరిగాయని అన్నారు. మా దగ్గర చాలా స్పష్టమైన ఇన్‌ఫర్మేషన్ వుంది. రు.1365 కోట్లకు ఎస్టిమేట్స్ తయారు చేసారు. సర్, నేను ఎక్కువగా మాట్లాడను, ఒక్క నిమిషమే మాట్లాడతాను. "Under the present phase i.e., Phase I of Stage II, it was originally planned for creation of irrigation potential of 1.36 lakh acres but based on the demand from the public and the public representatives, it was decided to create an irrigation potential of two lakh acres in this phase itself. " అంటే ఈ హౌజ్‌ను మంత్రి గారు చాలా స్పష్టంగా మిస్‌లీడ్ చేసారు. ఇందులో చాలా స్పష్టంగా వుంది.. మీరు క్రిందన చూసినట్లయితే, దాని కెపాసిటీ ఎంత వుందంటే, The Scope and Definition of the work - The scheme has been envisaged to transfer 28 cumex of Godavari Waters. అంటే, రెండు విషయాలు వారు చెప్పింది చాలా స్పష్టంగా వుంది. అదే విధంగా ఈ రోజు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, స్టీల్ ధర పెరిగిందని అన్నారు. అయితే ఈ రెండింటిలో స్టీల్ ధర పెరగాలి. "The rate of steel for pipes is adopted at Rs. 37274-00 per M.T., at Hyderabad as per the invoice of sale since the rates for steel is not available in S.S.R. "

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు గారూ, what is your suggestion?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అందుకనే నేను చెబుతున్నాను. ఈ రెండింటిలో కూడా ఇక్కడ సి.ఇ. గారి సంతకం వుంది, ఆఫీసర్ల సంతకాలు కూడా వున్నాయి. మినిస్టర్ గారు కూడా చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : మీరు ఇస్యూకి రండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : నేను ఆ ఇస్యూ గురించే మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారూ, ఇప్పుడు డిస్కషన్ కాదు, దీనిపైన మీ డిమాండ్ ఏమిటి ? ఇందాక మీరు స్పీకర్ ముందు ఫైల్స్ పెట్టాలని అన్నారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సర్, నన్ను చెప్పనివ్వండి ఒక్క నిమిషం. ముఖ్యమంత్రి గారు మాట్లాడినపుడు కాని, నిన్న మంత్రి గారు మాట్లాడినపుడు కాని, వారు చెప్పిన మాటలు వాస్తవం కాదని ఈ రెండు జి.ఒ.ల ద్వారా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రెండు ఫిగర్స్ మధ్యా వున్న వ్యత్యాసం చూసినట్లయితే, రు.1365 కోట్లు కావలసింది, రు.1757.18 కోట్లు అయింది. అంటే మీరు ఆలోచించవలసింది రు.390 కోట్లు 3 రోజులలో పెరిగాయి. ఎస్టిమేట్లను తారు మారు చేసారు.

MR. SPEAKER: You are not allowed to go into the discussion.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, సుమారు రు.400 కోట్లు బూస్టప్ చేసి కాంట్రాక్టర్లకు అప్పజెప్పారంటే, ఈ విషయంలో మీకూ బాధ్యత వుంది, మాకూ బాధ్యత వుంది, సభకూ బాధ్యత వుంది. ఇది ఏ ఒక్కరి డబ్బో కాదు, ప్రజాధనం. దయచేసి ఆలోచించండి. నిన్నటి నుంచి చెబుతున్నాము. తమకు డాక్యుమెంటరీ ఎవిడెన్స్ కూడా పంపిస్తాము. సర్, ప్రభుత్వం సమాచార చట్టం అంటున్నది. వారు సమాచార చట్టం గురించి చాలా గొప్పగా చెబుతున్నారు. ఇంత కంటే బ్లాటెంట్ మిస్‌యూజ్ ఏమైనా వుందా ? గవర్నమెంట్‌ను వదిలి పెట్టండి, ప్రతిపక్షాన్ని వదిలిపెట్టండి. ప్రజల పట్లైనా వారికి బాధ్యత వుందా లేదా ? ఈ సభ పట్లయినా వారికి బాధ్యత వుందా లేదా ? అందుకనే ........

మిస్టర్ స్పీకర్ : దీని పైన నాది కూడా ఒక సజెషన్ వుంది, అది కూడా మీరు వినండి. నా సజెషన్ ఏమిటంటే, ....

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

